SBISUHC
RIGHT IS MIGHT
RIGHT DUTY

*Rights without duties
make anarchy
Duties without rights
make slavery*

- Francis Bacon

March 2019

మార్చి 2019

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

*Eternal Vigilance is the price of liberty* - **Jawaharlal Nehru**

## బ్యాంకింగ్ రంగ కార్మికోద్యమానికి స్ఫూర్తిదాయకంగా అహ్మదాబాద్‌లో ఫెడరేషన్ మహాసభ




**మార్చి** 9వ తేది 2019 నాడు అహ్మదాబాద్ నగరం భారత దేశ బ్యాంకింగ్ రంగ కార్మికోద్యమ చరిత్రలో ఒక వినూత్న అధ్యాయానికి శ్రీకారం చుట్టిన చారిత్రాత్మక సమావేశానికి వేదికగా నిలిచింది. అఖిల భారత ఎస్.బి.ఐ. స్టాఫ్ ఫెడరేషన్ వర్ధిల్లాలి అన్న రణన్నినాదం మహా సభలో పాల్గొన్న వేలాది బ్యాంకు ఉద్యోగుల హృదయాల్లో నిర్విరామంగా ప్రతిధ్వనించింది. కాశ్మీర్ నుండి కన్యాకుమారి దాకా దేశం నలుమూలలనుండి కదం తొక్కుతూ విచ్చేసిన ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ సభ్యులతో సమావేశ ప్రాంగణం మినీ భారతావనిని తలపించింది.

ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ జిందాబాద్, ఫెడరేషన్ మార్చ్ ఆన్ అన్న నినాదాలతో సభ్యుల నృత్యాలతో మధ్యాహ్నం 1 గంటకు ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ అధ్యక్షులు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ ప్రధాన కార్యదర్శి కా॥వి.వి.యస్.ఆర్.శర్మ, మన ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కా॥యస్.కె.బండ్లిష్, ఫెడరేషన్ సీనియర్ ఉపాధ్యక్షులు కా॥అజయ్ ఎన్ బదానీలు అత్యంత రమణీయంగా అలంకరించిన వాహనంలో ఆసీనులు కాగా వేలమంది ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ సభ్యుల నినాదాలతో ర్యాలీ ఎంతో క్రమశిక్షణతో సాగింది. మధ్యాహ్నం రెండు గంటలకు సభా ప్రాంగణంలో మన ఫెడరేషన్ అధ్యక్షులు కా॥వి.వి.యస్.ఆర్.శర్మ ఫెడరేషన్ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఫెడరేషన్ త్రైవార్షిక సమావేశాలను శ్రీ ప్రశాంత్‌కుమార్ డిప్యూటీ మేనేజింగ్ డైరక్టర్ (హెచ్ఆర్) మరియు కార్పొరేట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రారంభించారు. గ్లోబల్ ట్రేడ్ యూనియన్ రంగంలో నాలుగు దశాబ్దాల








అనుభవం ఉన్న UNI APRO ప్రతినిధి బ్రదర్ క్రిస్టోఫర్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సమావేశానికి గౌరవ అతిథులుగా శ్రీ కె.టి.అజిత్, చీఫ్ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్), కార్పొరేట్ సెంటర్, ముంబయి; శ్రీదుఖ్‌బంధు రథ్, చీఫ్ జనరల్ మేనేజర్, అహ్మదాబాద్ సర్కిల్; ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫీసర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కా॥రామ్‌కుమార్ సభాపతి; నేషనల్ కన్ఫడరేషన్ ఆఫ్ బ్యాంకు ఎంప్లాయిస్ అధ్యక్షులు కా.ఎస్.సి.బాలాజీ విచ్చేశారు.

మన ఫెడరేషన్ అధ్యక్షులు కా॥వి.వి.యస్.ఆర్.శర్మ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి మన ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కా॥సంజీవ్‌కుమార్ బండ్లిష్, సీనియర్ ఉపాధ్యక్షులు కా॥అజయ్



ఎన్.బదానీ, కా॥అరుణ్ భగోలీవాల్, కా॥సిద్ధార్థఖాన్, ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ అనుబంధ సర్కిల్స్ అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులు, ఇతర ఫెడరేషన్ ఎగ్జ్యాక్యూటివ్ కమిటీ సభ్యులు వేదిక మీద ఆశీనులవగా జ్యోతి ప్రజ్వలనతో సమావేశం ఆరంభమయినది. వివిధ సర్కిళ్ళ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను వేదిక మీదకు ఆహ్వానించినప్పుడు ఆయా సర్కిళ్ళ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే విధముగా "నాద్ & సాద్" బృందంప్రదర్శించిన నృత్య కార్యక్రమాలు సభ్యులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

కా॥అజయ్ ఎన్ బదాని, ఛైర్మన్, రిసెప్షన్ కమిటీ మరియు సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ స్వాగతోపన్యాసంతో ఆరంభమయిన ఈ సమావేశంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ ప్రధాన కార్యదర్శి మరియు మన ఫెడరేషన్ అధ్యక్షులు కా॥వి.వి.యస్.ఆర్.శర్మ గారు అధ్యక్షోపన్యాసం చేస్తూ "ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్‌కు అధ్యక్షులుగా సేవచేసే అవకాశం రావడం నా అదృష్టం. విభిన్న సంస్కృతుల సమ్మేళనమైన మన ఫెడరేషన్ భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచిస్తుంది. ఇంతటి విశాలమయిన దేశంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులందరినీ ఒక్క తాటిపైకి నడిపించే మహత్తరమయిన సంస్థ మన ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్, ఒక బాధ్యత గల ఫెడరేషన్‌గా బ్యాంకింగ్‌రంగ సేవలను కంప్యూటరీకరించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్




ఇండియా యాజమాన్యంతో ఒప్పందం కుదుర్చుకున్నపుడు బ్యాంకింగ్ రంగంలోని ఇతర యూనియన్లు కంప్యూటరీకరణను తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ, బ్యాంకు అభివృద్ధిని కాంక్షించే ప్రోగ్రెసివ్ ట్రేడ్ యూనియన్‌గా ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుంది. ఈ రోజు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో పాజిటివ్ దృక్పథంతో ఆలోచించే యాజమాన్యం ఉంది. మన ఫెడరేషన్ సిద్ధాంతపరంగా ద్వైపాక్షిక చర్చల ద్వారా యాజమాన్యంతో చర్చించి ఎన్నో ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది. రాబోయేకాలంలో మనం సంఘటితంగా ముందుకు కదులుదాం. మరిన్ని విజయాలను సొంతం చేసుకొందాం" అని పిలుపునిచ్చారు.





"వ్యక్తిగతంగా ఈ సమావేశం నాకు ఎన్నో భావోద్వేగాలను కలిగిస్తున్నది. అధ్యక్షునిగానే కాక, ఈ ఫెడరేషన్ సభ్యునిగా నాకు ఈ త్రైవార్షిక సమావేశాలు చివరి సమావేశాలు. ఇంకో ఆరుమాసాలలో నేను బ్యాంకు నుండి పదవీ విరమణ చేయబోతున్నాను. రాబోయే రోజులలో మన ఫెడరేషన్ మరింత దృఢంగా రూపుదిద్దుకుని కొత్తతరానికి సేవలందించడంలో ముందుంటుందని ఆశిస్తున్నాను. ఈ సందర్భముగా నాకు మార్గదర్శకులయిన కా॥తారకనాధ్ గారిని, కా॥మురళీగారిని ఎన్నటికీ మరువలేను" అలాగే ఫెడరేషన్ అధ్యక్షునిగా తన ఉన్నతికి తోడ్పడిన పలువురు నాయకులు, సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. బ్రదర్.క్రిష్టఫర్ UNI APRO గారికి నాలుగు దశాబ్దాలకు



పైగా అంతర్జాతీయ కార్మికసంఘంలో అనుభవం ఉన్నందున ఈ కార్యక్రమానికి ఆహ్వానించామని పేర్కొన్నారు. ఎన్నడూ కనీ, వినని రీతిలో అద్భుతంగా ఫెడరేషన్ సమావేశాల ఏర్పాట్లు చేసిన అహ్మదాబాద్ సర్కిల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కా॥అజయ్ ఎన్.బదానీ మరియు వారి టీమ్‌ని, వారి నిబద్ధతను ప్రశంసించారు.

ఈ సందర్భముగా UNI APRO Regional Secretary బ్రదర్ క్రిష్టఫర్ మాట్లాడుతూ "ఫెడరేషన్ అధ్యక్షులు కా॥వి.వి.యస్.ఆర్.శర్మగారు చెప్పిన ద్వైపాక్షిక ఒప్పందాలు అన్నవి ఒక్క స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు SBI స్టాఫ్ ఫెడరేషన్ మధ్యనే ఉన్నాయి. ప్రపంచంలో చాలాచోట్ల యాజమాన్యాలలో ఆ దృక్పథం లేదు. అందువల్ల చాలా సమస్యలు వస్తున్నాయి. కానీ SBIలో కనిపిస్తున్న వాతావరణం బయట ప్రపంచంలో కనిపించక పోవడానికి ప్రధాన కారణం ద్వైపాక్షిక చర్చలు. అటువంటి దృఢమైన ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ లో సభ్యులయినందుకు మీరంతా అదృష్టవంతులు.

యుఎన్ఐ సమావేశాలలో చక్కటి ప్రెజంటేషన్స్ ఇచ్చి, తన అనుభవంతో మరియు ఆలోచనలతో UNI కి అందించిన సేవలకు గుర్తింపుగా ఫెడరేషన్ అధ్యక్షులు కా॥వి.వి.యస్.ఆర్. శర్మగారిని ఈ సందర్భముగా సభ అనుమతితో UNI APRO తరఫున సత్కరించదలచుకున్నాను. అని పేర్కొంటూ మిన్నంటిన సభ్యుల హర్షధ్వానాల మధ్య ఒక చక్కటి జ్ఞాపికతో సత్కరించారు.

ఈ సమావేశంలో మన ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి



కా॥సంజీవ్‌కుమార్ బండ్లిష్ మాట్లాడుతూ "ఫెడరేషన్ ఇచ్చిన ఏ పిలుపునయినా అందుకొని మనస్ఫూర్తిగా పాటించే సభ్యులే ఫెడరేషన్ యొక్క బలం. మనలో ఈ ఐక్యత ఉన్నంతకాలం మనం ఎటువంటి పోరాటాలనైనా చేయగలం. ఎటువంటి విజయాలనయినా సాధించగలం. ఈరోజు మన బ్యాంకులో మన ఛైర్మన్‌గారు, ఈ రోజు సమావేశాలను ప్రారంభించిన మన బ్యాంకు డిప్యూటీ మేనేజింగ్ డైరక్టర్ (హెచ్ఆర్) మరియు కార్పొరేట్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ ప్రశాంత్‌కుమార్‌గారు ఉద్యోగులపట్ల ఎంతో సానుకూల దృక్పథం తో వ్యవహరించడం వలన ఈ మధ్యకాలంలో మనకు బ్యాంక్‌తో ఎన్నో ఏళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలకు సానుకూల పరిష్కారం లభించిందని తెలిపారు. సిబ్బందికి సంబంధించిన మిగిలిన సమస్యలకు






కూడా త్వరలో పరిష్కారం లభిస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. సమస్యల పరిష్కారంలో ఎంతో సహాయ సహకారాలందించిన మన బ్యాంకు డిప్యూటీ మేనేజింగ్ డైరక్టర్ (హెచ్‌ఆర్) మరియు కార్పొరేట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ ప్రశాంత్‌కుమార్‌గారికి మరియు HR Team అందరికీ ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటూ, డెంటల్ ట్రీట్మెంట్‌కు మరియు, కంటి అద్దాలకయ్యే ఖర్చులకు బ్యాంకు చెల్లింపులు చేయాలని అలాగే అవార్డ్ స్టాఫ్‌కు కూడ ప్రతి సంవత్సరం ఆరోగ్య పరీక్షల నిర్వహణ సదుపాయం కలుగచేయాలని కోరారు.

ఈ సందర్భముగా మన బ్యాంకు డిప్యూటీ మేనేజింగ్ డైరక్టర్




(హెచ్‌ఆర్) మరియు కార్పొరేట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ ప్రశాంత్‌కుమార్ గారు మాట్లాడుతూ "ఈ రోజు మన బ్యాంకు బిజినెస్ 100 బిలియన్ డాలర్లకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మన బ్యాంకులో 2.70 లక్షల మంది ఉద్యోగులు, అధికారులు ఉన్నారు. మీకు 100 బిలియన్ డాలర్ల వ్యాపారం ముఖ్యమా, 2.70 లక్షలమంది ఉద్యోగులు ముఖ్యమా అంటే నేను ఖచ్చితంగా 2.70 లక్షలమంది ఉద్యోగుల సంక్షేమమే ముఖ్యమని నమ్ముతాను. 2.70 లక్షలమంది ఉద్యోగుల భద్రతపై మేము శ్రద్ధ తీసుకుంటే ఈ 2.70 లక్షల మంది ఉద్యోగులు, అధికారులు బ్యాంకు యొక్క 100 బిలియన్ డాలర్ల వ్యాపారంపై శ్రద్ధ తీసుకుంటారని నా ప్రగాఢ విశ్వాసం. రాబోయే రోజులు ఇంకా బాగుండాలని ఆశిద్దాం" అని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ఇంకా ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫీసర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కా॥రామ్‌కుమార్ సభాపతి మాట్లాడుతూ "1995వ సం॥ములో ఇదే అహ్మదాబాద్‌లో జరిగిన ఆలిండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ జనరల్ బాడీ సమావేశానికి ముంబయి సర్కిల్ నుండి డెలిగేట్‌గా హాజరయ్యాను. ఇపుడు ఇదే అహ్మద్‌బాద్‌లో జరుగుతున్న సమావేశానికి ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫీసర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా హాజరవ్వడం ఆనందంగా ఉంది. కా॥సంజీవ్ కుమార్ బండ్లిష్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగానేకాక యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ కన్వీనర్‌గా యావత్ బ్యాంకింగ్ రంగంలోని ఉద్యోగులు మరియు అధికారులు అందరికీ




చక్కటి వేతన సవరణ ఒప్పందాన్ని సాధిస్తారని ఆశిస్తున్నాము అని పేర్కొన్నారు.

నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ బ్యాంకు ఎంప్లాయీస్ అధ్యక్షులు కా॥ఎస్.సి.బాలాజీ సభ్యుల నుద్దేశించి మాట్లాడుతూ "బ్యాంకుల విలీనాల వల్ల ఎన్నో బ్యాంకు బ్రాంచీలు మూతపడుతున్నాయి. దానివల్ల ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. బ్యాంకుల విలీనాన్ని మనం పూర్తిగా వ్యతిరేకిద్దాం" అని పిలుపునిచ్చారు.

ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ చరిత్రలో మొదటిసారి ఈ ఫెడరేషన్ కాన్ఫరెన్స్‌లో పూర్వ కార్యనిర్వాహకవర్గ సభ్యులందరినీ సన్మానించడం జరిగింది. దీనిలో భాగంగా మన యూనియన్ పూర్వ నాయకులు మరియు ఫెడరేషన్






ప్రధాన కార్యదర్శి కా॥యం.వి.మురళి, మరియు పూర్వ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు కా॥పి.నందకిషోర్, కా॥డి.యస్.యన్.రాజు, కా॥కె.యన్.రామచంద్రరావులను మరియు గత మూడు సంవత్సరములలో పదవీ విరమణ చేసిన కౌన్సిల్ సభ్యులను సమావేశం ఘనంగా సత్కరించింది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ యూనియన్ అహ్మదాబాద్ సర్కిల్ అధ్యక్షులు కా॥కె.యల్.షియాని వందన సమర్పణతో నాటి ప్రారంభోత్సవ వేడుకలు ముగిసాయి.

10.03.2019 వ తేదీ ఉదయం 10 గంటలకు ఫెడరేషన్ అధ్యక్షులు కా॥వి.వి.యస్.ఆర్.శర్మగారి అధ్యక్షతన జరిగిన ప్రతినిధుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి నివేదికను ఆమోదించడమేకాక ఆయా ప్రాంతములలో సభ్యులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ప్రతినిధులు చర్చించడం జరిగింది. ప్రతినిధులు లేవనెత్తిన అనేక సందేహాలపై ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కా॥సంజయ్‌కుమార్ బండ్లిష్ విపులంగా వివరించారు.

తదనంతరం సర్వసభ్య సమావేశం, రాబోయే మూడు సంవత్సరములకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నది.

సాయంత్రం 7 గంటలకు జరిగిన ఎన్నికలలో మన ఫెడరేషన్ అధ్యక్షులుగా కా॥వి.వి.యస్.ఆర్.శర్మ, సీనియర్ ఉపాధ్యక్షులుగా కా॥అజయ్ ఎన్.బదానీ, కా॥అరుణ్ భగోలీవాల్, కా॥ సిద్ధార్థఖాన్, ప్రధాన కార్యదర్శిగా కా॥సంజీవ్‌కుమార్ బండ్లిష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్‌గా కా॥కె.ఎస్.రవీంద్రనాథ్, డి.జి.యస్‌గా కా॥ఎన్.రాధాకృష్ణన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కా॥టి.సుబ్బారావు ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్‌గా మన సర్కిల్ నుండి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ త్రైవార్షిక సమావేశాలను అద్వితీయంగా నిర్వహించిన అహ్మదాబాద్ సర్కిల్ యూనియన్ నాయకత్వాన్ని, సభ్యులను కొనియాడుతూ ప్రతినిధుల సమావేశం ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ సందర్భముగా నూతనంగా ఎన్నికయిన మన ఫెడరేషన్ కార్యవర్గానికి, ఫెడరేషన్ కౌన్సిల్ మెంబర్స్‌కు విజిలెంట్ అభినందనలు తెలుపుచున్నది.

## MARCH QUIZ 2019

1. Which Brand says 'husbands are useless'?
2. For this post, Rs. 15,000/- is deposited with RBI. Rs. 1.5 lac is the salary but $3.8 million is spent per annum for this post. (Hint: TN Seshan & P A Sangma failed ) which post?
3. Which city is famous for Blue Pottery ?
4. What is the new name of Planning Commission ?
5. Which is the only university outside US to have the largest number of billion graduates ?
6. Which Newspaper won 117 Pulitzer prizes?
7. Which famous Gandhi follower founded Dakshin Bharat Hindi Prachara Sabha?
8. Which institution recruits candidates under the tagline "Silent Yet Strong"?
9. Where would you find Yaksha & Yakshini Statue?
10. What is the common name for "Annual Financial Statement" mentioned in our constitution?

*Compiled by :* **Com. V. Siva Rama Krishna**
Kovanur Branch

**(For Answers, please see next month issue)**

### ANSWERS FOR THE FEBRUARY 2019 QUIZ

1. Deutsche Bank
2. Bank of Sweden
3. Unilever
4. Income Tax Officer
5. JK Rowling
6. Arundhati Bhattacharya (Former SBI Chairperson)
7. CBI
8. C V Raman.
9. Nagpur
10. Indian Air Force

# అంతర్జాతీయ మహిళాదినోత్సవం




**ఎస్.బి.ఐ.** మహిళా ప్రగతి సేవా సమాజం ఆధ్వర్యంలో మార్చి 19, 2019న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. ఎల్‌హెచ్‌ఓ కాంపౌండ్‌లో జరిగిన సభకు డి.జి.యం. & సి.డి.ఓ., హైదరాబాద్ సర్కిల్ శ్రీ కె.వి.బంగారు రాజు గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథులుగా మన ప్రధాన కార్యదర్శి కా॥వి.వి.ఎస్.ఆర్.శర్మ, మన అధ్యక్షులు కా॥ఎన్.రాధాకృష్ణన్, కా॥ఎన్.వి.ఎస్.వేదమూర్తి, ట్రెజరర్ ఎస్‌బిఐఒఎ, హైదరాబాద్ సర్కిల్ హాజరయ్యారు.

మహిళా ప్రగతి సేవా సమాజం అధ్యక్షురాలు శ్రీమతి సంధ్య తమ అధ్యక్షోపన్యాసంలో, మహిళా ప్రగతి సేవా సమాజం 1973లో ఏర్పాటు చేయబడిందని, అప్పటి నుండి స్వచ్ఛంద సేవా సంస్థలకు, వృద్ధాశ్రమాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. ఈ విరాళాలు అందచేయడానికి ఎల్.హెచ్.ఒ. కాంపౌండ్‌లోని లోకల్ హెడ్ ఆఫీస్, ఎస్‌సిఎబి, సిపిపిసి, హైదారాబాద్ మెయిన్ బ్రాంచి, సిబిహెచ్, ఎన్ఆర్ఐ బ్రాంచీలలోని అధికారులు, ఉద్యోగులు ముందుకు వచ్చి తమ వంతు సహాయాన్ని అందిస్తున్నారని తెలియచేశారు.

ముఖ్య అతిథి శ్రీ బంగారు రాజు గారు మాట్లాడుతూ సుమారు 4 దశాబ్దాల కాలంగా మహిళా ప్రగతి సేవా సమాజం ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందించతగ్గ విషయమని, వారు చేసే ఈ మంచి పనికి మేనేజ్‌మెంట్ ఎల్లవేళలా సహకరిస్తుందన్నారు. మహిళలు ఏ పనినైనా ఓర్పుతో, నేర్పుతో చేస్తారని అందువల్లనే నేడు సమాజంలో వారు ఎన్నో రకాల పాత్రలను విజయవంతంగా నెరవేరుస్తున్నారని అన్నారు.

ఎస్‌బిఐ ఎస్‌యుహెచ్‌సి ప్రధాన కార్యదర్శి కా॥ వి.వి.ఎస్.ఆర్.శర్మగారు మాట్లాడుతూ మహిళలకు మన సమాజంలో ఒక గౌరవప్రదమైన స్థానమున్నదని, మన యూనియన్ కూడ అదే విధమైన స్థానాన్ని మహిళా సభ్యులకు ఇస్తోందని అన్నారు. ఎన్ని సమస్యలెదురైనా ఎదుర్కొని మహిళలు ముందుకు సాగుతున్నారని చెప్పటానికి ఎస్‌బిఐ మహిళా ఉద్యోగులే నిదర్శనమన్నారు. మహిళలను యూనియన్ నాయకత్వంలోకి కూడ బాగా ప్రోత్సహించటం జరుగుతోందని, దాని ఫలితంగానే నేడు హైదరాబాద్, అమరావతి సర్కిల్ స్టాఫ్ యూనియన్ల పరిధిలో 8 మంది మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీలు, వైస్‌ప్రెసిడెంట్, ఎజిఎస్ స్థాయిల్లో పనిచేస్తున్నారని, ఇది యూనియన్‌కు గర్వకారణమన్నారు. బ్యాంక్ పరిధిలో మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తామెప్పుడూ ప్రథమ ప్రాధాన్యతనిస్తామని, రాబోయే రోజులలో కూడా దానిని కొనసాగిస్తారని తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు.

ఎస్‌బిఐ ఎస్‌యుహెచ్‌సి అధ్యక్షులు కా॥ఎన్.రాధాకృష్ణన్ మాట్లాడుతూ మహిళలు ఇంటా, బయటా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించటంలో తమకు తామే సాటి అని నిరూపించుకుంటున్నారన్నారు. అనేక అర్హతలు, అవకాశాలు ఉన్నప్పటికీ కుటుంబ బాధ్యతల కోసం వాటిని త్యాగం చేస్తున్నారన్న విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు.

సమాజం సెక్రటరీ శ్రీమతి పద్మశ్రీ సెక్రటరీ రిపోర్టు సమర్పించారు. మహిళా సమాజం ఏర్పడినప్పటి నుండి తోటి వారికి ఆసరాగా నిలవటం కోసం కొన్ని సంస్థలకు ఆర్థిక సహకారాన్ని అందచేస్తున్నదని తెలిపారు. కొద్దిమంది వ్యక్తులచే ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమానికి నేడు ఎల్‌హెచ్‌ఒ ప్రాంగణంలోని అధికారులు, ఉద్యోగులు తమ వంతు సాయం చేస్తూ ముందుకు వెళ్ళటానికి తోడ్పడుతున్నారని, వారికి మహిళా సమాజం తరఫున ధన్యవాదాలు తెలియచేశారు. రాబోయే రోజుల్లో కూడ దీనిని ముందుకు తీసుకెళ్ళవలసిన అవసరాన్ని గుర్తించి, యువతరం ముందుకు వచ్చి బాధ్యతలు స్వీకరించాలని కోరారు.

ఆఫీసర్స్ అసోసియేషన్ ట్రెజరర్ శ్రీ వేదమూర్తి మాట్లాడుతూ ఇంత మంచి సందర్భంలో జరుగుతున్న సభలో అతిథిగా పాల్గొనటం తనకు అనుకోకుండా కలిసి వచ్చిన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఎస్‌బిఐ మహిళా ప్రగతి సేవా సమాజం సేవలు మెచ్చుకోదగ్గవని, భవిష్యత్తులో మరింత విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరుకుంటున్నానన్నారు.

కీర్తన ఫౌండేషన్, రాధాకిషన్ హోమ్స్, మాతాపితరుల సేవా సదనం, పీపుల్ విత్ హియరింగ్ ఇంపెయిర్డ్ నెట్‌వర్క్ (PHIN) మొ॥ సంస్థలకు అతిథుల చేతుల మీదుగా విరాళాలు అందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా Hyd. LHO కాంపౌండ్‌లో పనిచేసే మహిళా ఉద్యోగులకు నిర్వహించిన వ్యాసరచన, అంత్యాక్షరి, ఫన్‌గేమ్స్‌లో విజేతలకు బహుమతి ప్రదానం జరిగింది.

సభ ప్రారంభానికి ముందు శ్రీమతి సుధారాణి సారథ్యంలో మహిళా ఉద్యోగులు ప్రదర్శించిన లఘునాటిక అందరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో మన యూనియన్ హెడ్‌క్వార్టర్స్ డి.జి.ఎస్‌లు కా॥శ్రీరాం, కా॥శ్రీనివాస శర్మ, వైస్ ప్రెసిడెంట్ కా॥రవీంద్రనాథ్, ట్రెజరర్ కా॥శాండిల్య, కాంపౌండ్‌లోని లోకల్ సెక్రటరీలందరు పాల్గొన్నారు. శ్రీమతి గాయత్రి, సిపిపిసి వందన సమర్పణ చేయగా జాతీయ గీతాలాపనతో సభ ముగిసింది.

## 7 LESSER-KNOWN MINERALS THAT CAN REDUCE YOUR RISK OF OSTEOPOROSIS

**Apart from calcium and Vitamin D, include these minerals in your diet for strong bones. What's more is that they can reduce risk of osteoporosis as well! Know all about them here.**

**HIGHLIGHTS**

- Deficiency of zinc decreases bone density.
- Manganese supports bone development and maintenance.
- Inadequate copper levels are linked to osteoporosis.

Everyone knows Vitamin D and calcium are critical for bone mass, particularly after the age of 40. But there are some lesser-known minerals - and lesser-known facts - crucial for good bone health. According to a report in The Open Orthopedics Journal, these minerals include silicon, magnesium, copper, zinc, manganese and boron. All of these minerals are better for bone health and joint strength. It is important to note that minerals and vitamins are best absorbed by the body in their natural form. This is partly because they are consumed with other dietary elements, which further helps improve overall digestion and absorption. Conversely, synthetic supplements may not be absorbed by the body as they are taken separately. The body may react differently to artificially-created supplements, unlike the food sources of these minerals.

Vegan and vegetarian diets may lack in some vitamins and minerals that essential for bone health. These include calcium, zinc, iron as well as Vitamin B12 and D. In such cases, supplements are indispensable.

Additionally, in the era of fast, processed and packaged foods, selected supplements may still be required, as per the doctor's prescription. Consuming supplements without the doctor's advice can be dangerous and is best avoided.

It is safer to consume foods sources of these minerals. Women will particularly benefit by including these foods in their diet as they typically lose one percent bone mass annually. After menopause, the loss accelerates to four percent per year.

### Lesser-known minerals for bone health

**1. Magnesium:** Deficiency of magnesium can be directly related to osteoporosis. Lack of magnesium in the body leads to formation of crystals and impacts secretion and activity of parathyroid hormone. Magnesium deficiency may also foster low-grade inflammation. In order to increase bone density and increase intake of magnesium, eat more peanuts, cashews, cereals, brown rice, lentils (dal) and kidney beans.

**2. Silicon:** Silicon is a mineral which improves bone matrix quality. Silicon deficiency means poor skeletal development. Good dietary sources of silicon include whole grain cereals and granola; apricots and prunes; green beans; and brown rice.

**3. Boron:** Deficiency of boron can affect bone development and regeneration. By influencing production and activity of steroid hormones, it helps in preventing loss of calcium and demineralisation of bones. It also minimises urinary excretion of calcium and magnesium while boosting absorption of calcium in peri-and post-menopausal women. Boron also promotes proper utilisation of Vitamin D. Food sources of boron are apricots, raisins, prunes, peanuts and almonds.

**4. Vitamin K:** Essential for healthy bones, Vitamin K helps lower risk of fractures. It prevents hardening of arteries and build-up of calcium in artery walls. Besides, it also helps in activating osteocalcin protein, which fortifies bone structure and helps bones absorb calcium in a better way. Broccoli, kiwi, kale, spinach, yoghurt and avocado are all rich in Vitamin K.

**5. Copper:** Inadequate copper levels are linked to osteoporosis. Organ meats such as liver contain high amounts of copper, which is also found in oysters, lobster, Spirulina, almonds, cashews, sesame seeds and dark chocolate.


**6. Manganese:** This mineral supports bone development and maintenance. It's especially critical for geriatric people as it boosts bone mineral density in conjunction with zinc, calcium and copper. Almonds, beans, legumes, oatmeal, bran cereals, brown rice, whole-wheat bread, leafy green vegetables, pineapple and dark chocolate are good sources of manganese.

**7. Zinc:** Deficiency of zinc decreases bone density, leading to osteoporosis. Shellfish, meat, legumes, seeds, nuts, dairy products, eggs and whole grains are good sources.

## FASCINATING FACTS

- The tea bag was invented in 1908.
- Carrots contain 0% fat.
- Plastic bottles were first used for soft drinks in 1970.
- Sound travels 4.3 times faster through water than in air.
- Soccer is the most followed sport.
- Volleyball was invented in 1895.
- In developed countries 27% of food is thrown away.
- Niagara Falls could fill 4,000 bathtubs every second.
- It takes 1 alligator to make a pair of shoes and 3 for a pair of boots.
- Your most active muscles are in your eye.
- A banana contains 75% water.
- 13 people die every year from vending machines.

## VIGILANT - CARTOON



## e-CIRCULARS ISSUED DURING FEBRUARY - 2019

SBI SCHOLAR LOAN SCHEME RECATEGORISATION & INCLUSION OF INSTITUTIONS
NBG/PBU/PL-SCHOLAR/56/2018 - 19 DATED 01/02/19

CUSTOMER SEGMENTATION UPDATED LIST OF HOLDERS OF POSTS TO BE IDENTIFIED AS 'VIP' CUSTOMER
NBG/PBU/PREM-VIP-COD/5/2018 - 19 DATED 01/02/19

"CHEQUE TRUNCATION SYSTEM (CTS) - UNIFORM HOLIDAYS FOR CALENDER YEAR 2019 -GRID"- WISE"
NBG/AGNYBKG-CTS/25/2018 - 19 DATED 02/02/19

STAFF: MISCELLANEOUS PAYMENT OF DEARNESS ALLOWANCE FOR THE MONTHS OF FEBRUARY, MARCH & APRIL 2019
CDO/P&HRD-IR/83/2018 - 19 DATED 04/02/19

MERCHANT ACQUIRING BUSINESS (MAB) UPWARD REVISION IN MDR FOR CREDIT CARD TRANSACTIONS ON POS TERMINAL AND BHARAT QR
R&DB/CS&NB-MAB/39/2018 - 19 DATED 04/02/19

DETECTION OF SHORTAGES/ MUTILATED NOTES IN SOILED NOTE REMITTANCE/ CHEST BALANCES
NBG/AGNYBKG-RBI-I/26/2018 - 19 DATED 04/02/19

STAFF: MISCELLANEOUS TRANSFER / POSTING OF EMPLOYEES WHO ARE CARE GIVER OF DISABLED DEPENDENTS
CDO/P&HRD-PM/84/2018 - 19 DATED 07/02/19

KYC UPDATION & CENTRALIZATION OF KYC DOCUMENTS
R&DB/OPS-KYC/KYC/10/2018 - 19 DATED 08/02/19

SOP-HOME LOAN INTEREST CERTIFICATE
NBG/RE,H&HD-HL/58/2018 - 19 DATED 13/02/19

SANCTION OF STAFF LOANS TO EMPLOYEES OF E-ABS/E-BMB MARKING OF LIEN ON PROVIDENT FUND
CDO/P&HRD-IR/86/2018 - 19 DATED 13/02/19

PROCEDURE ON CASH RECEIPTS: MODIFIED INSTRUCTIONS
R&DB/BOD-GB/116/2018 - 19 DATED 13/02/19

DEARNESS RELIEF PAYABLE TO BANK'S PENSIONERS AND FAMILY PENSIONERS FOR THE MONTHS FEBRUARY 2019 TO JULY 2019
CDO/P&HRD-PM/87/2018 - 19 DATED 14/02/19

INTEREST RATE STRUCTURE: RECTIFICATION
NBG/RE,H&HD-HL/59/2018 - 19 DATED 14/02/19

ONLINE CREATION OF CHARGE ON LAND
NBG/ABU/PDM-AGRI GEN/60/2018 - 19 DATED 15/02/19

CORPORATE LOAN: REVIEW & MODIFICATIONS
CCO/CPPD-ADV/172/2018 - 19 DATED 16/02/19

PERSONAL BANKING: AUTO LOANS REGISTRATION OF AUTO LOAN SECURITY INTREST IN CERSAI SITE MIGRATION OF CAR LOAN DOCUMENTS TO CPCS FROM LINKED BRANCHES
NBG/PBU/AL-AUTOLOAN/42/2018 - 19 DATED 16/02/19

TDS ON SALARIES OF EMPLOYEES FINANCIAL YEAR 2018-19 (ASSESSMENT YEAR 2019-20)
CDO/P&HRD-PM/89/2018 - 19 DATED 16/02/19

PROJECT LOTUS: DIGITIZATION OF SAVINGS ACCOUNT OPENING PROCESS USING OFFICIALLY VALID DOCUMENTS (OVDS)-ENHANCEMENTS / IMPROVEMENTS IN THE EXISTING PROCESS
R&DB/S&DB-YONO/19/2018 - 19 DATED 16/02/19

CREDIT RISK ASSESSMENT (CRA) MODEL FOR RESIDENTIAL REAL ESTATE
CRO/RMD-CRMD/11/2018 - 19 DATED 18/02/19

INTEREST RATES: CONCESSIONS
CCO/CPPD-ADV/173/2018 - 19 DATED 18/02/19

MASTER CIRCULAR: RBI FACILITY FOR EXCHANGE OF NOTES AND COINS
NBG/AGNYBKG-RBI-I/28/2018 - 19 DATED 20/02/19

YONO (PROJECT): PERSONAL BANKING ADVANCES XPRESS CREDIT LOAN (DIGITISED PROCESS)
NBG/PBU/PL-XPRESS/59/2018 - 19 DATED 21/02/19

LEAVE TRAVEL CONCESSION (LTC)/ HOME TRAVEL CONCESSION (HTC) REIMBURSEMENT OF TRAVELLING EXPENSES:CLARIFICATION
CDO/P&HRD-PM/91/2018 - 19 DATED 22/02/19

IT- HARDWARE PURCHASE : REVISED PANEL OF VENDOR PARTNERS
IT/GLOBALIT-PR/15/2018 - 19 DATED 22/02/19

SME ADVANCES: FINANCE TO TRADE & SERVICES SECTOR: REVISION IN COLLATERAL SECURITY NORMS
NBG/SMEBU-T&S/68/2018 - 19 DATED 22/02/19

MASTER CIRCULAR ON HOME LOANS AND HOME RELATED LOANS UPDATED AS ON 31.01.2019
NBG/RE,H&HD-HL/60/2018 - 19 DATED 22/02/19

REWARD AND RECOGNITION PROGRAM FOR THE SECURITY STAFF
CDO/SECURITY-R&R/3/2018 - 19 DATED 25/02/19

LOS-PB FUNCTIONALITY DELEGATION OF FINANCIAL POWER AND ONLINE CONTROL RETURN IN LOS
NBG/PBU/AL-AUTOLOAN/43/2018 - 19 DATED 25/02/19

ADVANCES RELATED SERVICE CHARGES W.E.F. 01.04.2019
CCO/CPPD-ADV/177/2018 - 19 DATED 27/02/19

WITHDRAWALS IN SB ACCOUNTS
NBG/PBU/LIMA-SB/24/2018 - 19 DATED 28/02/19

NEW VOUCHER VERIFICATION QUEUE (NEW VVQ) SYSTEM IDENTIFYING ALTERNATIVE TO OVVR SYSTEM
R&DB/BOD-GB/128/2018 - 19 DATED 28/02/19

**Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com**

Editor, Printed & Published by : V.V.S.R. SARMA, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.
Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.